# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయిస్

బి.ఎస్.ఎన్.ఎల్. (రిజిష్టర్ నెం. 4906)

తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్.

సర్క్యులర్ నెం. 3/2024 తేది.17-03-2024

## మహిళా దినోత్సవ & హోలి పండగ శుభాకాంక్షలతో.

**డియర్ కామ్రేడ్స్,**

మన సి.హెచ్.క్యూ. పిలుపు మేరకు తేది. 13-02-2024 నుండి తేది. 17 02-2024 వరకు ఆందోళన కార్యక్రమాన్ని దేశంలో మరియు మన రాష్ట్రంలోని అన్ని జిల్లాల కేంద్రాలలో లంచ్ అవర్ డెమానస్ట్రేషన్, సబ్ మిషన్ ఆఫ్ మెమోరాండం మరియు పి.ఎం. గారికి పోస్ట్ కార్డులు వ్రాయుట కార్యక్రమములు చాలా ఉత్సాహంగా నిర్వర్తించారు. వారందరికి పేరు పేరున సర్కిల్ యూనియన్ విప్లవాభివందనములు తెలియ చేస్తుంది. మన ప్రధాన సమస్య తేది. 01-01-2017 నుండి 3వ వేజ్ రివిజన్ జరుగుట, అది సాధించినచో స్టాగ్నేషన్ సమస్య ఒక కొలిక్కి వస్తుంది. మన ఆందోళన కార్యక్రమము కా॥ ఒ.పి. గారి మార్గదర్శనికతకు దగ్గరలో జరిగింది. ఇప్పుడు మేనేజ్‌మెంట్‌లో కొంత చలనము కల్గింది.

ఎట్టకేలకు మన ఆందోళన కార్యక్రమము ద్వారా డైరెక్టు (హెచ్.ఆర్.) గారు తాను ఇచ్చిన మాట ప్రకారము తేది. 05-03-2024 న 3వ వేజ్ రిజిజన్‌పై సమావేశము జరిపించారు. ఆ సమావేశములో వేజ్ రివిజన్ కమిటీ చైర్మన్ గారు కుండ బద్దలు కొట్టినట్టుగా మాట్లాడినారు. వేజ్ రివిజన్‌పై ఇది 11వ సమావేశము. ఇప్పటి వరకు మేనేజ్‌మెంట్ సమావేశములలో 3 మార్లు వారు ఇవ్వదలచుకన్న వేజ్ రివిజన్ ప్రపోజల్స్ ఇచ్చారు. (02-12-2018, డిసెంబర్ 2021, నవంబర్ 22) దానిలో ఫిట్‌మెంట్‌లు కూడా తెలియచేసినారు. చివరి ప్రపోజల్ నవంబర్ 22లో ఇచ్చిన దానిలో ఎన్.ఎఫ్.టి.ఈ చెప్పిన విధంగా గ్రూప్ -డి స్కేల్ 17000 నుండి 19000కు మార్చి ఇచ్చారు. మిగతావి కూడ అదే దామాషాతో చేసారు. కాని ఫిట్‌మెంట్ కు వచ్చే వరకు 0% కన్న ఎక్కువ ఇవ్వలేమని చెప్పుతూ మినిమం /మాగ్జిమం లు పెంచినచో పెన్షన్ కంట్రిబ్యూషన్ సమస్య వస్తుందని చెప్పారు.

ఈ సమావేశము తర్వాత మన నాయకులు సి.ఎం.డి. గారిని కలిసి మాట్లాడినారు. ఇప్పుడు సి.ఎం.డి. గారితో కొంచెము మార్పు కనిపించినది. వారు కూడా 0% పిట్‌మెంట్ కన్న ఎక్కువ ఇవ్వలేమని, ప్రపోజ్డ్ (నవంబర్ 22) స్కేల్స్ వల్ల వేజ్ లాస్ గానీ, స్టాగినేషన్‌లు వచ్చినచో తమ దృష్టికి 15-02-2024లోగా తేవాలని వాటిని సవరించుతామని చెప్పారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా చర్చలు ఆపవద్దని కూడా కోరారు. కావున సమస్య మన చేతిలోనే యున్నదని స్పష్టం అయ్యింది. ఇపుడు వేజ్ రివిజన్ చేసుకోకుంటే 2027 లో జరగనున్న వేజ్ రివిజనన్ 01-01-2007 ఆధారంగా జరుగును. అది గుర్తించుకోవాలి.

ఒక వైపు కేంద్ర ప్రభుత్వం బి.ఎస్.ఎన్.ఎల్.కు రెండు మార్లు ప్యాకేజీలు ఇచ్చామని పెద్ద పెద్ద అక్షరాలతో పేపర్లలో చూస్తున్నాము, చదువుతున్నాము, అయినా బి.ఎస్.ఎన్.ఎల్.కు 4 జి రాలేదు. రెవెన్యూ పెరుగుటలేదు. దానికి దోషులు కార్మికులా అనేది పెద్ద ప్రశ్న. బి.ఎస్.ఎన్.ఎల్.లో రెవెన్యూ పేరుగుట లేదు కనుక 3 వ వేజ్ రివిజన్ జరుపుట ఇబ్బంది అని మేనేజ్‌మెంట్ చెప్పడం వింటున్నాము. వి.ఆర్.ఎస్.తర్వాత బొటాబొటిగా 59వేల మంది ఉద్యోగులు మిగిలి యున్నారు. వారికి వేజ్ రివిజన్/పి.ఆర్.సి. ఇస్తే ఎంత ఖర్చు అవుతుంది చెప్పుట లేదు.

ప్యాకేజీల పేరుతో కాలాన్ని గడుపుట సరియైనది కాదు.

**సర్కిల్ కార్యాదర్శుల సమావేశము** మార్చి 6, 7 తేదీలలో సర్కిల్ కార్యదర్శుల సమావేశములు ఢిల్లీలో జరిగినవి. 6 గురు కార్యదర్శులు మినహా అందరు హాజరైనారు. మన ప్రధాన కార్యదర్శి 3వ వేజ్ రివిజన్‌పై మాట్లాడిన తర్వాత వేజ్ రివిజన్‌పై సుదీర్ఘ మైన చర్చ జరిగింది. చివరికి (3) తీర్మాణాలు చేసారు. వేజ్ రివిజన్ (ఎన్.ఎఫ్.టి.ఇ) మెంబర్లు, కార్యదర్శులు మాట్లాడిన దానిని దృష్టిలో నుంచుకొని 3వ వేజ్ రివిజన్‌పై నిర్ణయము తీసుకోవాలని (ఫిట్‌మెంట్) కోరారు.

(బి) అదే విధంగా ప్రధాన సమస్యలైన (ఎ) 3వ వేజ్ రివిజన్, (బి) కారుణ్య నియామకాలపై బ్యాన్ ఎత్తివేయుట, (సి) పరీక్షలు జరుపుటకు "నామ్స్" ఫీల్డ్ రియాల్టీని బట్టి నిర్ణయించాలని (డి) 2007 నుండి పెరిక్స్ మరియు అలవెన్సులు సవరించలేదు. కావున వాటిని వెంటనే సవరించాలి. (ఇ) కొత్త ప్రమోషన్ పాలసీని తేవాలనే డిమాండ్సుతో కూడిన బ్యాడ్జెస్ తయారు చేసి వాటిని ధరించి, ఏప్రిల్ 3, 4, 5 తేదీలలో డ్యూటీలు చేయాలని, చివరి రోజైన తేది.05-04-2024న పెద్ద ఎత్తున లంచ్ అవర్ డెమానిస్ట్రేషన్ చేయాలని తీర్మానించారు.

సి) మహారాష్ట్ర సర్కిల్‌లో 230 పైగా ఉద్యోగులను క్యాస్ట్ సర్టిఫికేట్‌పై వేధించుట సరికాదని వారికి రావలసిన పెన్షనరీ బెనిఫిట్స్‌లను తొందరగా పే చేయాలని తీర్మానించారు.

కా॥ ఏప్రిల్‌లో జరపదలచుకున్న ఆందోళనా కార్యక్రమాన్ని మాన రాష్ట్రంలో దిగ్విజయం చేయాలని విజ్ఞప్తి.

3) మన రాష్ట్రంలో ఆధార్ - పాన్ కార్డు లింక్ కానివారు 174 మంది యున్నారని గత నెల సర్కిల్ ఆఫీసు తెలియజేసింది. దాని వల్ల 20% వేజెస్‌ను గత నెలలో పేలో రికవరీ చేశారు. ఆధార్ - పాన్ లింక్ చేసుకోవాలని మీడియా మరియు కేంద్ర ప్రభుత్వము గత సంవత్సరము నుండి తెలియచేస్తూ వచ్చింది. మన రాష్ట్రంలో ఒకటి రెండు జిల్లాలు మినహాయించి అకౌంట్స్ వారు అందరికి తెలియజేశారు. దీనిపై పై స్థాయిలో టాక్స్ సెక్షన్ వారితో మాట్లాడినాను. కానీ ఫలితం లేదు. కావున జిల్లా కార్యదర్శులకు విజ్ఞప్తి. పాన్, ఆధార్ లింక్ గురించి చొరవ తీసుకోవాలి, రికవరీ అయిన డబ్బులు రావాలంటే కొంత సమయం పడుతుంది, గుర్తించాలి.

4) శ్రీ చాగంటి శ్రీనివాస్ సి.జి.ఎం. గారు డాట్ లో అడ్వైజర్‌గా వెళ్ళినారు. వారి స్థానములో శ్రీ పి.జి. నిర్మల్ గారు నూతన సి.జి.ఎం. గా జాయిన్ అయినారు. వారు వారి విధినిర్వహణలో విజయము సాధించాలని, మన రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తారని ఆశిద్దాము.

5) జె.ఇ. నుండి జె.టి.ఒ. (టి) 50% ఇంటర్నల్ కోటా పరీక్ష గూర్చి కార్పోరేట్ ఆఫీస్ నోటిఫికేషన్ తేది. 12-02-2024 న విడుదల చేసింది. పరీక్ష తేది, రిజిస్ట్రేషన్ వివరాలు తరువాత తెలియ చేస్తారు. ఈ పరీక్ష దేశంలో 23 సర్కిల్‌లలో జరగును. మొత్తం ఖాళీలు 525+9 (పి.డబ్ల్యూ. బి.డి.) (ఒ.సి-221, ఎస్సీ - 197, ఎస్.టి. -107). ఇక మన రాష్ట్రంలో మొత్తం ఖాళీలు 8+1 (పి.డబ్ల్యు. బి.డి) (ఒ.సి.-3, ఎస్సీ 4, ఎస్టీ -1) పరీక్ష కేంద్రము హైదరాబాద్‌లో యుంటుంది.

భవదీయుడు

**విప్లవాభివందనములతో...**

(ఎ. రాజమౌళి)
సర్కిల్ కార్యదర్శి